కథ

# నేను చేసిన తప్పే నువ్వు చేయకు



గంటి భానుమతి

కారుని సెల్లార్‌లో పార్క్ చేశాను. పక్కనే వున్న సెల్‌ని, బాగ్‌ని చేతిలోకి తీసుకుని, కారు లాక్ చేసి లిఫ్ట్ దగ్గరికెళ్లి బటన్ నొక్కి టైం చూశాను. రాత్రి ఎనిమిదిన్నర. నేను కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్‌ని, ఆ తర్వాత హిమాయత్ నగర్‌లోని స్పోకెన్ ఇంగ్లీషు ఇన్‌స్టిట్యూట్‌లో పార్ట్‌టైం. ఇంటికి వచ్చేటప్పటికి రోజూ ఎనిమిదీ, ఎనిమిదిన్నర. లిఫ్ట్ వచ్చింది. మరో ఇద్దరు సరిగ్గా అదే సమయానికి గబగబా వచ్చారు.

మూడో అంతస్తులోని నా ఫ్లాట్ కెళ్లి, తలుపు వేసి, సేఫ్టీ చెయిన్ తగిలించి, బాగ్‌ని, సెల్‌ని సోఫాలో పడేసి బాత్రూంలో కెళ్లి మొహం కడుక్కుని బయటి కొచ్చేప్పటికి ఫోన్ మోగుతోంది.

"హలో!" అన్నాను.

"మమ్మీ! నువ్వేనా! ఎప్పట్నించో ట్రై చేస్తున్నాను నీకోసం! ఆల్మోస్ట్ వన్నవర్! కాంటాక్ట్ చెయ్యపోతున్నాను. థాంక్ గాడ్! ఇప్పుడైనా దొరికావు!" ఆదుర్దాగా అంది క్షమ.

"ఏంటంత కంగారు! ఏం జరిగింది! " అంతకన్నా ఆత్రంగా అడిగాను.

"మమ్మీ!" అంటూ క్షమ ఏడ్చేసింది.

"ఏమ్మా! ఏం జరిగింది?" నాకు భయం వేసింది. ఒక్కసారిగా తన ఏడుపు విని. అవును మరి ప్రాణాలన్నీ క్షమమీద పెట్టుకుని బ్రతికాను.

"నేనీ ఇంట్లో ఉండలేను. అయాం ఫెడప్ విద్దీస్ పీపుల్. ఐ కాంట్ లివ్ హియర్"

"ఏమైంది! పిచ్చిగాని పట్టలేదు కదా! ఏమిటా మాటలు? అర్థం అయ్యే మాట్లాడుతున్నావా!" కోపంగా అన్నాను.

"పిచ్చి నాక్కాదు. ఆ ఇంట్లో వాళ్లకి. నేనింక ఒక్కక్షణం కూడా ఈ ఇంట్లో ఉండలేను. ఇక్కడెవరికీ నేనంటే ఇష్టంలేదు" ఏడుపు.

కంగారు పడ్డాను.

"ఇది చెప్పు. నువ్వు నిశాంత్ పోట్లాడుకున్నారా! చిన్న చిన్న దెబ్బలాటలు చాలా సహజం. అందుకోసం ఇల్లు వదిలేస్తానంటావా!"

ముక్కు ఎగపీల్చింది.

"ఆపెయ్! అందరూ నాకు పాఠాలు, నీతులు చెప్పేవారే. నువ్వొక్కదానివే నాకు తక్కువయ్యావు. నేనూ మామూలు ఆడదాన్నే. నా వీక్‌నెస్‌లు నాకున్నాయి. మీరంతా ఏదో సూపర్ హ్యూమన్ బీయింగ్స్ అయినట్లు మాట్లాడుతున్నారు. నేను చేసే ప్రతీ పనిలోను తప్పు వెతకడమే మీ అందరి పని. ఇంక నువ్వేం అనకు. ఆగిపొమ్మని అనకు. నేను వస్తున్నాను."

"ఇంత రాత్రివేళ, ఒక్కదానివి, అక్కణ్ణించి రావడం... సరేలే... ఒకటి రెండు రోజుల్లో నీ మనసు కూడా మారచ్చు. అయినా... నేను కూడా... నిశాంత్‌కి నచ్చ చెప్తాను. ఇంక దెబ్బలాడకు..."

ఇంకా ఏదో అందామనుకున్నాను. ఈ లోపలే ఫోన్ పెట్టేసింది. చేతిలోని రిసీవర్ పెట్టి కిటికీలోంచి చీకట్లోకి చూస్తుండిపోయాను.

ఒక్కగానొక్క కూతురు. చిన్నప్పట్నించి ప్రాణాలు దాని మీద పెట్టుకుని ఉంటున్నాను. ఆమెకి నేనూ, నాకు ఆమె. క్షమ కాకుండా నా కీ లోకంలో ఎవరున్నారు ఇంక!

క్షమతో అన్నాను కానీ, నిశాంత్‌కి నేను నచ్చచెప్పగలనా! ఆ పని నేను చెయ్యగలనా! నిశాంత్ వెర్షన్ నేను అర్థం చేసుకోగలనా! అమ్మ చంద్రాన్ని అర్థం చేసుకోగలిగిందా! అప్పుడు...

000

ఈ రోజున క్షమ నుంచున్న రోడ్డు మీద ఇరవై రెండేళ్ల క్రితం నేను నుంచున్నాను. ఇలాగే, క్షమలాగానే, నేను కూడా ప్రతి చిన్నవిషయం అమ్మకి చెప్పేదాన్ని. అత్తగారింటి వాతావరణానికి నేనస్సలు ఎడ్జస్ట్ కాలేక, నా ఇగోని తృప్తి పరచలేక అయోమయంగా కనబడ్తున్న జీవితాన్ని, చంద్రాన్ని అర్థం చేసుకునేంత పరిపక్వత లేక అమ్మ దగ్గరకెళ్లి ప్రతిదీ చేరేసేదాన్ని. అహంకారం... అందరికీ అహంకారం... ఆ అహంకారమే నాకూ చంద్ర మధ్య గోడలా నిల్చుండిపోయింది. మా జీవితాల్ని చెరోవైపుకి లాగింది, దూరం పెంచేస్తూ.

నా మీద ప్రేమ అమ్మానాన్నలని వివేకశూన్యులుగా చేసింది. ఆలోచనారహితుల్ని చేసింది. ప్రతీదానికి అమ్మకొంగులోకి దూరిపోవడం, నాన్న నీడలోకి జరిగిపోవడం చంద్రాని కస్సలు నచ్చలేదు.

క్షమలాగానే నేను ఇంటికి వచ్చేస్తానని, ఇంటికి వచ్చేశాను. నాన్నగారి అహంకారం, అమ్మ మాటలు పరిస్థితిని ఇంకా దిగజార్చాయి. 'నా కూతురు నాకేం బరువు కాదు! దానికి విలువ లేని ఇంట్లో అదెందుకుంటుంది? కోడల్ని గౌరవించలేని ఇంటికి నేనెల్లా పంపిస్తాను.'

'చదువుండగానే, డబ్బుండగానే సరిగాదు. జీవితం నడవడానికి, అణకువ, ఒద్దిక, మాటతీరు, పెద్దవాళ్లంటే గౌరవం, మొగుడంటే భయం ఉండాలి. అది నేర్పించండి. మీ అమ్మాయికి' మావగారి అహంకారం.

'నేను వెళ్లమన్లేదే! తనే వెళ్లిపోయింది. అలాంటప్పుడు నేను రమ్మనమని ఎలా పిలుస్తాను?' చంద్రం పట్టుదల.

"వాళ్లు పిల్చేవరకూ నువ్వెళ్లకు" అమ్మ సలహా.

నాకే అర్థం అవనంతగా, నా జీవితం, నాతో సంబంధం లేకుండా, అర్థం పర్థంలేని పట్టుదల, అహంకారాల మధ్య నత్తలా నడిచింది.

నేనూ నువ్వు సమానమే, నేను నీ అంత సంపాదిస్తున్నాను అన్న నా అహంకారం ఏమైంది? ఈ జీవితం నాలో ఏం మిగిల్చింది? ఈ మొగవాళ్లు ఎంత హృదయం లేనివాళ్లు. సున్నితంగా ఉండడం రాదా! ఫ్రాయిడ్ ఏ రోజున ఇగో, సైకో ఎనాలసిస్, ఇడ్ లిబిడో మొదటిసారిగా కనిపెట్టాడో, ఈ మొగ అనే స్పీషిస్‌కి కరెక్ట్‌గా సరిపోతాయి. ఈ జాతి కారెక్టర్‌కి సరిపోతాయి.

గంటలు, రోజులు గడిచిపోయాయి. నా తప్పేంటి? నేనేం తప్పు చేయలేదు. అన్న మెట్టు నుంచి తప్పు చేశానా! అన్న మెట్టుకి చేరాను. ఆలోచిస్తే ఎంత చిన్నవిషయం దానికింత వెలకట్టానా! ఎంత సంకుచితంగా ప్రవర్తించాను! మనుషులకు వీక్‌నెస్‌లుండవా! బ్రాడ్‌గా ఆలోచించడం మొదలెట్టాను.

బంధాలు, సంబంధాలు నిలుపుకోవడం కోసం ఉన్న గుప్పెడు హృదయాన్ని ఎన్‌లార్జ్ చెయ్యాల్సిందే! ఎదుటివాళ్లు చేసిన తప్పు ఎలాటిదైనా క్షమించాల్సిందే! నేనే వెళ్లిపోదామనుకున్నాను. అదే అన్నాను నాన్నగారితో. "చంద్ర రాకుండా నువ్వెళ్లడానికి వీల్లేదు. అతగాడికేనా పౌరుషం! మేమేం పౌరుషం లేనివాళ్లం కాదా. అసలు మా తాతకెంత పౌరుషం ఉందో ఓసారి ధవళేశ్వరం వెళ్తే తెలుస్తుంది! మానాన్నగారెంతటివారో పిఠాపురం వెళ్తే ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు! మా ముత్తాత సోమైయులు గారు వీధుల్లోంచి శివాలయం వెళ్తున్నారంటే ఎక్కడివాళ్లక్కడ కిక్కురు మనకుండా ఉంటారు. అలాంటి భార్గవరాముడి అంశలోంచి వచ్చినవాళ్లం నేను చంద్రానికి తల ఒగ్గడమే!'

నేను అనేదాన్ని ఉన్నానన్న విషయం సంగతి ఆలోచించకుండా, లేని చంద్రం, అతని తల్లిదండ్రుల గురించి ఆడిపోసుకోవడం రాత్రింపగళ్లు అదే గొడవ. రాన్రాను నాకు అమ్మానాన్నలంటే, వాళ్ల

## నడిచేది నడిపించేది

నడక కూడా ఓ కళే! నడకను బట్టి వెంటనే ఎవరైనా అలసిపోయివున్నారనో, అనారోగ్యంతో బాధ పడుతున్నారనో గుర్తించగలం. చురుకైన నడక చూస్తే వారెంత ఆరోగ్యంగానూ, ఫిట్‌గానూ, స్మార్ట్‌గానూ వున్నారో తెలుస్తుంది. వ్యక్తిత్వాన్ని బయల్పరచే సంగతి కనుక ఇష్టం వచ్చినట్లుగా కాక, అందరూ చక్కగా నడవాలి.

నడిచేటప్పుడు చెప్పులు, సాండల్స్‌తో చప్పుళ్లు చేయకూడదు. దారిలోని దుమ్ము రేపుకుంటూ నడవకూడదు. చప్పుళ్ల వల్ల జనాన్ని అనవసరంగా ఆకర్షించటం జరుగుతుంది.

పాదాలను బలంగా వేయటం, జఘనభాగాన్ని, తలను, నడుమును కదిలించటం చెయ్యకూడదు. దీని వల్ల నవ్వులపాలు కావలసివస్తుంది. ఇటువంటి నడక చూసేవారిని సైతం ఇబ్బందిలో పడేస్తుంది. వ్యక్తిత్వానికి మరిన్ని అందాలను సంతరించేది నడకే కనుక, దాన్ని ఎన్నడూ నిర్లక్ష్యం చెయ్యకూడదు.

ఎన్.



మాటలంటే విసుగు, అసహ్యం కలగడం మొదలెట్టాయి. నాలో గూడుకట్టుకున్న గుబులు, రెస్ట్‌లెస్‌నెస్, నిద్రలేమి, చెలరేగే అశాంతి. చంద్రం అంటే నాకు చాలా ఇష్టం. అతి చిన్న విషయాన్ని అజ్ఞానంగా అమ్మెచ్యూర్డ్‌గా ప్రవర్తించి నా జీవితాన్ని చింపేసుకుంటున్నాననిపించింది. జీవితం ఒకసారి చిరిగిందంటే దాన్ని అతికించుకోడానికి, కుట్టడానికి జీవితకాలం సరిపోదు.

ధైర్యంచేసి ఉత్తరం రాశాను.''ఊహలు వేరు, వాస్తవం వేరు. థియరీ చదవడానికి బాగున్నా ప్రాక్టికల్స్ నువ్వు నేనూ సరిగా చేయలేకపోయాం. మొగవాడి అహంకారం ముందు ప్రేమ ఓ అడుగు వెనక్కే. నువ్వు నేను చాలా సాధారణ మనుష్యులం అని పెళ్లయ్యాక ఉదాహరణలతో సహా చదువుకున్నాను. అర్థం చేసుకున్నాను. మనిద్దరిలోను లేనిది మానసిక పరిపక్వత. ఎన్ని ఎక్స్‌పీరియన్స్‌లుంటే అంత అనుభవం. ఎంత అనుభవం వస్తే అంత మెచ్యురిటీ. జరిగినదాంట్లో మనిద్దరి తప్పు లేదు. నేను నిన్ను మర్చిపోవడం ఇంపాజిబుల్ అన్న సంగతి నాకు అర్థం అయింది. ఇంక జీవించడం అనేది అవుటాఫ్ క్వశ్చన్. మరి నీ సంగతేమిటీ? నీ హృదయంలోంచి నా బొమ్మని చెరిపేశావా!''

నేను నిశాంత్‌కి నచ్చచెప్పగలనా! 'నేను క్షమని క్షమించను. తప్పు తనదే' అంటే దాని జీవితం ఏమవుతుంది? మరో 'నేను'లా అయిపోతుందా! నా ఆలంబనల్లో దాని జీవితం హాయిగా ఉంటుందా! క్షమకి నిశాంత్ అంటే ప్రేమ కాబట్టే ఏడుపు ధ్వనించింది. ఆమె మాటల్లో అదే లేకపోతే ఆ కంఠంలో నిర్దాక్షిణ్యం, కాఠిన్యం ఉండేది.

జవాబుగా మావగారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. "నువ్వు వెళ్లిపోయావన్న అవమానం భరించలేక, ఇల్లు విడిచి వెళ్లిపోయాడు. నువ్వు వాణ్ణి మర్చిపోలేనట్లే, వాడు కూడా నిన్ను మర్చిపోలేదు. మీ అమ్మానాన్నలు మీ జీవితాల్లో తలదూర్చి, అతినాజూకైన మానసిక బంధాన్ని లాగి, నీ జీవితాన్ని చిందరవందర చేశారు."

వణికిపోయాను. నా వైవాహిక జీవితం ఇంత తొందరగా, ఇలా అనూహ్యంగా అర్థాంతరంగా ముగిసిపోతుందని అనుకోలేదు. ఎక్కడుంది లోపం? పెళ్లికి ముందున్న మా ప్రేమ పెళ్లి తర్వాత ఎందుకు లేదు? వైవాహిక జీవితానికి కావాల్సిన బేసిక్ ఎలిమెంట్ నమ్మకం క్రమేపి తగ్గిపోయిందా! అమ్మానాన్నలను నమ్మినట్లు చంద్రాన్ని ఎందుకు నమ్మలేకపోయాను. ఇగో ప్రాబ్లంసా! నన్నో చిన్నపిల్లని చేసి అమ్మానాన్నా నన్ను, నా జీవితాన్ని డామినేట్ చేస్తుంటే నేనెందుకూరుకున్నాను! అయిపోయింది. ఇక చంద్రంతో జీవితం, జరిగింది కల జరగబోయేది కల్ల. ఎక్కడున్నాడో! ఎలా ఉన్నాడో! ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో! నాకు కనీసం నెలల పాపయినా ఉంది. చంద్రానికది లేదు. ఎన్ని రాత్రిళ్లు ఏడిచానో నా తలగడకే తెలుసు. ఏదో తెలీని భావం, తప్పు చేశానన్న భావన ఇంట్లోంచి బయటకి రాకుండా, నన్ను రానీకుండా అడ్డుకుంటోంది. జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా చేరాను. నిరాసక్తత, నిరాడంబరం, నిర్వికారం జీవితాన్ని ఆక్రమించేశాయి. పుస్తకాలు, కాలేజ్, పాప ఇదే ప్రపంచంలో ఇన్నేళ్లు బ్రతికాను.

కాలింగ్ బెల్...

అప్పుడే క్షమ వచ్చేసిందా! అనాలోచితంగా, మొండిగా వచ్చేసిందా! నా కర్తవ్యం ఏమిటీ? నేనేం చెయ్యాలి? అసలు ఏం చెయ్యగలను?

హోల్‌లోంచి చూశాను. క్రాపు సరిచేసుకుంటున్న పాలవాడు.

పాలు పోయించుకుని ఫ్రిజ్‌లో పెట్టి, తలుపు మూస్తుంటే ఫ్రిజ్‌పైన ఉన్న నవ్వుతున్న క్షమ ఫోటోని ఓసారి చూశాను.

ఏడుపుగొంతు నా చెవుల్లో రింగుమంటోంది. పాపం! ఎంత బాధ పడిందో! ఫోన్లోనే ఏడుస్తూ మాట్లాడింది. నిజంగానే నిశాంత్ బాధపెట్టి ఉంటాడా! లేకపోతే క్షమ నిశాంత్ తప్పుని హైలైట్ చేస్తోందా! తల్లిప్రేమ నన్ను, నా ఆలోచనలని వేరే దారి పట్టిస్తోందా! తల్లికి, తన కూతురు చేసింది తప్పుగా అనిపించదు. క్షమ మరో 'నేను'గా మారుతోందా! నేను మా అమ్మలా ప్రవర్తిస్తే ఒక్కసారిగా భయం వేసింది. ఊహు... అమ్మ చేసిన తప్పు నేను చెయ్యను. నేను నిశాంత్ వైపునుంచి ఆలోచించడం మొదలెట్టాను. పెళ్లికి ముందు నుంచి నిశాంత్ నాకు తెలుసు. గండిపేట వాసవీలో ఇంజనీరింగ్ చేశాడు. ఇద్దరూ చెరో మూల ఉద్యోగం చేస్తున్నారు. వర్క్, టెన్షన్, టైంసెన్స్, టిఫిన్‌బాక్స్‌లు బయట లంచ్ చెయ్యడం... ఎన్నో కారణాలుండి వుంటాయి. నిశాంత్ ప్రవర్తన నాకేం విడ్డూరం కనపళ్లేదు. వాళ్లత్తగారి మంచితనమే చెప్పేది. ప్రతీదానికి ఎడ్జస్ట్ అయ్యే మామగారి సంగతి ఆనందంగా చెప్పేది. అలాటిది ఈరోజున ఇల్లు వదిలి వచ్చేస్తానంటే...

నేను వాళ్ల మధ్యలోకి వెళ్లారా! నేను నిశాంత్‌కి నచ్చచెప్పగలనా! 'నేను క్షమని క్షమించను. తప్పు తనదే' అంటే దాని జీవితం ఏమవుతుంది? మరో 'నేను'లా అయిపోతుందా! నా ఆలంబనల్లో దాని జీవితం హాయిగా ఉంటుందా! క్షమకి నిశాంత్ అంటే ప్రేమ కాబట్టే ఏడుపు ధ్వనించింది. ఆమె మాటల్లో అదే లేకపోతే ఆ కంఠంలో నిర్దాక్షిణ్యం, కాఠిన్యం ఉండేది. రెండురోజులు పోతే వాళ్ల తప్పులు వాళ్లే తెలుసుకుంటారు. ఈరోజు కాకపోయినా రేపయినా, దాన్ని జీవితాన్ని సమర్థించుకునే నేర్పు దానికి రావాలి. నా దగ్గరి కొచ్చేస్తానంటే ఎలా? ఈ ప్రపంచంలోని జీవరాశులన్నీ ఎడాప్టబులిటినెలా నేర్చుకుంటున్నాయి. ఫిట్టెస్ట్ సర్వైవల్. డార్విన్ థియరీ. భాష భావప్రకటన ఉంది కాబట్టి క్షమ నిశాంత్‌మీద కోపం ప్రదర్శిస్తోందా!

కళ్లు మూసుకున్నా, ఏవో ఆలోచనలు. ఓ నిర్ణయానికొచ్చాను.

ఫోన్ ఒళ్లో పెట్టుకున్నాను.

"హలో!.." చాలా నెమ్మదిగా అన్నాను.

"హలో!" నిశాంత్ గొంతు చాలా మాములుగా ఉంది.

"ఆంటీ, మీరా! క్షమ గదిలో ఉంది పిలవనా!"

హమ్మ య్య బయల్దేర లేదన్నమాట.

"అహా... వొద్దొద్దు... షేక్స్పియర్ డ్రామాల మీద వారంరోజులు ఢిల్లీలో సెమినార్లున్నాయి. అందుకని ఢిల్లీ వెళ్తున్నాను"

"అలాగా ఆంటీ... ఎప్పట్నించి?"

"ఎల్లుండి బుధవారం... నేనింట్లో ఓ పదిరోజులుండనని క్షమకి చెప్పెయ్యి!" నిశాంత్‌కి మరో మాటకి ఛాన్స్ ఇయ్యకుండా ఫోన్ పెట్టేసి, కనెక్షన్ తీసేశాను. సెల్ ఆఫ్ చేశాను.

టైం చూశాను. పది దాటింది.

కీరదోసకాయి తిని, పాలు తాగాను.

నిజాంకాలేజీలో జరిగిన బుక్ ఎగ్జిబిషన్‌లో నాన్‌ఫిక్షన్‌లో బెస్ట్ సెల్లర్ అయిన 'స్ట్రెయిట్ ఫ్రం గట్' కొన్నాను. దాన్ని తీసుకుని మంచం ఎక్కాను.

జీవితం అన్నది ఒక్కటే. కానీ, ఎవరి జీవితం వాళ్లదే. ■